

మాత్ర వేస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు రాజేంద్రనగర్‌లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూట్‌లో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో మున్ని, జిల్లా రోగనిరోధక అధికారి డాక్టర్ షికాయత్, కళాశాల ప్రిన్సిపాల్ వకీరా, డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ దివ్యం, జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, డీపీవో అక్రమ్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ఈ నెల 13వ తేదీ లోపు కొత్త పట్టా పాసుపుస్తకంతో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి డి.ఉష సోమవారం తెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి జూన్ 5 వరకు పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతు బీమా పథకం-2025 పాలసీలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు, నామినీల ఆధార్ కార్డులు అవసరం అని చెప్పారు. 1966 ఆగస్టు 14నుంచి 2007 ఆగస్టు 14 మధ్యలో పుట్టిన రైతులు బీమాకు అర్హులని తెలిపారు. జిల్లాలోని ఏఈవోలు, రైతు బీమా వివరాలు నమోదు చేస్తున్నట్లు, రైతులు వారిని సంప్రదించాలని ఆమె కోరారు.

జిల్లాలోని భూముల ధరలకు రెక్కలు రావడంతో వివాదాలు కూడా పెరిగిపోయాయి. భూముల హద్దుల విషయంలో ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఈ పంచాయితీలకు చెక్‌పెట్టడంలో సర్వేయర్లు కీలకం. కానీ ఇన్ని రోజులు సర్వేయర్ల కొరతతో జిల్లా వ్యాప్తంగా భూ కొలతలకు సంబంధించి 3వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అనేకమంది రైతులు కొలతల కోసం ఫీజులు చెల్లించి సర్వేయర్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే ఈ సమస్య త్వరలో పరిష్కారం కానుంది. లైసెన్స్‌డ్ సర్వేయర్లు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే వారి నియామకాల ప్రక్రియ పూర్తయింది.



సర్వే సమస్య తీరనుంది

జిల్లాకు 330 మంది సర్వేయర్లు కొత్తగా వస్తున్నారు. పరీక్ష రాసి శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు 70శాతం మంది ఉన్నారు. సర్వేయర్లలో మహిళలు కూడా ఉన్నారు. సర్వేయర్ల రాకతో భూ సమస్యలు ఇక తీరనున్నాయి. రిజిస్ట్రేషన్‌కు సర్వే రిపోర్టు తప్పనిసరి కానుంది. సర్వే రిపోర్టుతోనే రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఇంకా డిప్యూటీ సర్వేయర్ క్యాడర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొత్తగా రిక్రూట్‌మెంట్ అయితే ఈ పోస్టులు భర్తీ అయ్యేందుకు అవకాశముంది.

కె. శ్రీనివాసులు, సర్వే, ల్యాండ్ అసిస్టెంట్ డైరెక్టర్



తేలనున్న హద్దులు..

ఉండాల్సిన సర్వేయర్లు : 27
ఉన్న సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు : 14
ఖాళీలు : 13
కొత్తగా వస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లు : 330

తీరనున్న చిక్కులు!

జిల్లాకు 330 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల రాక

- భూ కొలతల విధానంపై శిక్షణ పూర్తి
- తొలగనున్న భూ పట్టాదారుల కష్టాలు
- ఖాళీగా 12 డిప్యూటీ సర్వేయర్ల పోస్టులు

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి) : జిల్లాకు 330 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు రానున్నారు. భూ కొలతలు, తీసే విధానం, హద్దులను ఎలా నిర్ణయించాలి. రికార్డుల పరిశీలన, ప్రాధాన్యం తదితర అంశాలపై నిపుణులతో శిక్షణ తీసుకున్నారు. రానున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లలో 70 శాతం బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఉన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఇక తీరనున్నాయి. జిల్లాలోని 27 మండలాలకు 14 మంది సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు ఉన్నారు. ఒక్కో సర్వేయర్‌కు రెండు మండలాల బాధ్యత అప్పగించారు. సర్వేయర్ల కొరత కారణంగా ఐకేపీలో పనిచేస్తున్న ముగ్గురిని సర్వేయర్లుగా విధులలోకి తీసుకున్నారు. కందుకూరు, మంచాల, మొయినాబాద్ మండలాల్లో ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ మూడు మండలాల్లో సర్వేయర్లుగా

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

పంద్రాగస్టుకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే పంద్రాగస్టు వేడుకలలో వీఐపీలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని తెలిపారు. వేడుకలకు వచ్చే అతిథికి గౌరవ వందనంతో పాటు వేడుకల్లో బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏవో సునీల్ కుమార్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 61 ఫిర్యాదులు

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో

మిగతా 8వ పేజీలో...



శంషాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఆస్పత్రులు, వైద్యులపై దాడులు ఆపాలి

- శంషాబాద్‌లో భారీ ర్యాలీ

శంషాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఆసుపత్రులు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వైద్యులు సోమవారం శంషాబాద్‌లోని హైదరాబాద్- బెంగుళూరు జాతీయ రహదారిపై ప్లకార్డులు చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు. వైద్యులపై దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని, ఆసుపత్రుల వద్ద ప్రత్యేక రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఇటీవల శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రోగి మృతిచెందగా, ఆస్పత్రి వైద్య సిబ్బందే కారణమని రాళ్లతో దాడి చేసి దుర్భాషలాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ ర్యాలీ ఎయిర్‌పోర్టు చౌరస్తా వద్ద ప్రారంభమై అంబేద్కర్‌చౌరస్తా, బస్టాండ్ చౌరస్తా, మధురానగర్, ఆర్బీనగర్, కొత్వాల్‌గూడ చౌరస్తా వరకు కొనసాగింది. ఐఎంఏ అసోసియేషన్ సభ్యులు, వివిధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చేవెళ్ల మండల పరిధిలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఆలూర్ పెద్ద వాగు

దంచికొట్టిన వాన

- ఉధృతంగా ప్రవహిస్తున్న ఈసీ, మూసీ వాగులు
- తాళ్లపల్లిలో అత్యధికంగా 64.5మి.మీ.ల వర్షపాతం

రంగారెడ్డి అర్బన్/శంకర్‌పల్లి/చేవెళ్ల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సోమవారం భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఈసీ మూసీ వాగులు ఉప్పొంగాయి. రంగారెడ్డి జిల్లాలోని హిమాయత్‌సాగర్, గండిపేట జలాశయాల్లోకి వరద నీరు చేరడంతో గేట్లు ఎత్తారు. చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి వాగు, దేవరంపల్లి, పామెన వాగు, షాబాద్ మండలం తాళ్లపల్లి, చందనవెల్లి, మొయినాబాద్ మండలం వెంకటాపూర్, శంకర్‌పల్లి మండలం ఫత్తేపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. షాబాద్ మండలం తాళ్లపల్లిలో అత్యధికంగా 64.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. షాబాద్ మండలం చందనవెల్లిలో 44.5 మిల్లీమీటర్లు, శంకర్‌పల్లిలో 38.3 మిల్లీమీటర్లు, చేవెళ్ల మండలం కందవాడలో 26.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో అత్యధికంగా 57.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. యాలాల మండలం ధావలాపూర్‌లో 37.0 మిల్లీమీటర్లు, వికారాబాద్‌లో 27.8 మిల్లీమీటర్లు, నవాబుపేట్‌లో 20.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాయత్రీ నగర్‌లో 27.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.

ఫత్తేపురం బ్రిడ్జి కింది నిలిచిన వరదనీరు

శంకర్‌పల్లి పట్టణంలో వర్షం దంచికొట్టింది. జోరువానకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. వానలో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అలాగే మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మున్సిపల్ పరిధిలోని ఫత్తేపురం బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచింది. దీంతో వాహనదారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గతంలో మున్సిపల్ సిబ్బంది బ్రిడ్జి కింద నీరు వెళ్లేందుకు కాలువ తీశారు. అయితే కాలువ పూడుక పోవడంతో మళ్లీ వర్షపు నీరు నిలిచింది. చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి తదితర మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, కుంటలు పొంగిపొర్లాయి. దీంతో పంటపొలాల్లోకి వర్షం నీరు చేరింది. రోడ్లన్నీ జలమయయ్యాయి.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే 7

జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్‌కు విశిష్ట గుర్తింపు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్‌కు ఎయిర్‌బేస్ నుంచి విశిష్ట గుర్తింపు లభించింది. స్కూల్ నిర్వహిస్తున్న ఈఏఎస్ఏ పార్ట్ 147, డీజీసీఏ సీఏఆర్ 147 అనుబంధ ప్రాథమిక శిక్షణా సంస్థలు, ఎయిర్‌బేస్ నమోదు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని స్పష్టం చేస్తుంది. ఇందుకు ఎయిర్‌బేస్ వారు స్వయంగా తమ అంతర్గత నాణ్యత ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారని జీఎంఆర్ ఏరో టెక్నిక్ అధ్యక్షుడు, అకౌంటబుల్ మేనేజర్ అశోక్ గోపీనాథ్ అన్నారు. ఇది శిక్షణా నాణ్యతకు, నైపుణ్య పరిజ్ఞానంలో ఉన్న గొప్పతనానికి లభించిన గుర్తింపు అన్నారు. జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్ గ్లోబల్ ఓఈఎం ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న మెయింటెనెన్స్ శిక్షణలో ప్రతిష్ఠాత్మక కేంద్రంగా, విమాన రంగానికి విశ్వసనీయమైన వేదికగా స్థిరపడుతుందన్నారు.

విద్యుత్ శాఖ ఉద్యోగులకు రూ.కోటి బీమా

సింగరేణి ఉద్యోగుల తరహాలో అమలు



ముర్తుజగూడలో విద్యుత్ సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సంక్షేమ పథకాలకు ఏడాదికి రూ.లక్ష కోట్ల ఖర్చు

- పట్టణీకరణకు అనుగుణంగా విద్యుత్ సదుపాయం
- అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సోలార్లు
- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- మూర్తుజగూడలో మూడు విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన

6

చేవెళ్ల/ మొయినాబాద్ రూరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి కార్మికుల తరహాలో రాష్ట్రంలోని విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికులకు కోటి రూపాయల బీమా వర్తింపచేసేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని ముర్తుజగూడ సమీపంలో చిలుకూరు, నాగిరెడ్డిగూడతోపాటు నవాబ్‌పేట్ మండల పరిధిలోని నారేగూడెం తదితర గ్రామాల్లో నూతనంగా రూ.20కోట్లతో నిర్మాణం చేయబోతున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లకు ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, విద్యుత్ శాఖ సీఎండీ ముషరఫ్ అలీ, కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. అలాగే వివిధ గ్రామాలకు మంజూరైన 80 ట్రాన్స్‌ఫార్మర్లు, 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను రైతులకు అందజేశారు. అనంతరం మొయినాబాద్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో

మిగతా 8వ పేజీలో...

దేశంలో ఎక్కడా లేని విధంగా..

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదలకు ప్రతినెలా సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలకు సంవత్సరానికి రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నాలుగు లక్షల యాభై వేల ఇందిరమ్మ ఇళ్లను రూ. 22,500 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు, 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద రైతుల ఖాతాలోకి వేసినట్లు పేర్కొన్నారు. 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రెటెడ్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. చేవెళ్ల నియోజకవర్గానికి సైతం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల మంజూరు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాలో నూతనంగా రేషన్ కార్డులు కొత్తవి 31,005 జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చిన సంఖ్య 1,92,444 అని చెప్పారు. జిల్లాలో మొత్తం 5.78.558 కార్డులు ఉన్నాయని, 19.51.057 లబ్ధిదారులకు 14.900 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రూ.61 కోట్ల 17 లక్షల ఖర్చుతో అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

- ఆగస్టు 15వరకు పెన్షన్లు పెంచకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం
- ఎన్‌బీసీ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి

పింఛన్లను పెంచాలని మహాధర్నా

- ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్
- బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ఆమనగల్లు, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారంటీల అమలు, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్ల పెంపుకోసం బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల పింఛన్‌దారులతో కలిసి కదం తొక్కారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీను, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఎన్‌బీసీ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్ దారులతో కలిసి గాంధీ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ లలితకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్‌వద్ద నిర్వహించిన సభలో ఆచారి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారం కోసం అన్ని వర్గాల ప్రజలను రేవంత్ సర్కార్ వంచనకు గురి చేసిందని ఆరోపించారు. ఓట్ల కోసం దివ్యాంగుల పింఛన్ రూ. 6 వేలకు, ఇతర అన్ని రకాల సామాజిక పింఛన్లు రూ. 4 వేలకు పెంచుతామని చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ 20 నెలలు కావొస్తున్న అమలు చేయకపోవడం నిస్సహాయులను మోసగించడమే అన్నారు. ఆగస్టు 15 వరకు పింఛన్లు పెంచకపోతే దసరా కు సొంత గ్రామం కొండా రెడ్డిపల్లికి వచ్చే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని పింఛన్ దారులు, బీజేపీ కార్యకర్తలతో కలిసి ముట్టడిస్తామని ఆచారి హెచ్చరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆమనగల్లు ప్రజలు తనకు ఓట్లు వేయలేదని ఈ ప్రాంతం అభివృద్ధి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆచారి మండిపడ్డారు. జంగారెడ్డి పల్లి - చంద్రాయన్‌పల్లి రోడ్డు పూర్తిగా పాడై ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్, నాయకులు గోరటి నర్సింహ్మా, రాంపాల్ నాయక్, దుర్గయ్య, రాంరెడ్డి, సింగం శ్రీను, చెక్కాల లక్ష్మణ్, మొక్తాల వెంకటయ్య, లక్ష్మణ్ రావు, కృష్ణయాదవ్, గుంపెని శ్రీను, రవిరాథోడ్, సుందూరు శేఖర్, మహేశ్, దండు శ్రీను, దుర్గాప్రసాద్, విష్ణు, పాష, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ శ్రీకాంత్ సింగ్, పద్మ అనిల్, జంతుక జానయ్య, నరేందర్, మన్యనాయక్, వగ్గు ప్రభాకర్, బక్కికుమార్, శ్రీను, బాలునాయక్, చెన్నకేశవులు, జెనిగల గిరి, తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో నిర్వహించిన మహాధర్నాలో తల్లోజు ఆచారి, బీజేపీ నాయకులు

పట్టు పురుగుల పెంపకంపై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త

మాడ్గుల, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిళ్ల రైతు వేదికలో సోమవారం 'మేరా రేషం-మేరా అభిమాన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్తలు శ్రీనివాస్, రాఘవేందర్, అసిస్టెంట్ డైరెక్టర్ నాగరత్న పాల్గొన్నారు. పట్టు పురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. పట్టు పురుగులు, మల్బరి సాగులో కలిగే సమస్యలపై, పంట సాగులో వచ్చే లాభాలపై వివరించారు. రైతుల అనుమానాలను నివృత్తి చేశారు. కొర్రతండాలో రాజు అనుభవాన్ని రైతులకు వివరించారు. ఏడీ రైతు శ్రీపాతి రాజిరెడ్డి పొలాన్ని సందర్శించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురమ్లల సత్తయ్య, మాజీ సర్పంచ్ బండ నర్సింహ, ఎస్.రాజిరెడ్డి, ఎండీ జాకిర్ హుస్సేన్, బాతల్‌రాజ్‌గౌడ్, బొజ్జ నర్సిరెడి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం



కార్యకర్తలతో మాట్లాడుతున్న సూర్యప్రకాశ్

చేవెళ్ల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ కృషి చేస్తోందని శంషాబాద్ ఏబీవీపీ కన్వీనర్ సూర్యప్రకాశ్ తెలిపారు. ఏబీవీపీ చేవెళ్ల పట్టణ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆయన ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో జాతీయ భావాలు నింపుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా శివకుమార్, కార్యదర్శిగా హారిక, ఉపాధ్యక్షులు హర్షిత, అనిల్, హరికృష్ణ, మహేశ్వరి, సంయుక్త కార్యదర్శులుగా శిరీష, వివేకానంద, ఆకాశ్, ప్రశాంత్‌లు ఎన్నికయ్యారు.



రేషన్ కార్డులు అందజేస్తున్న సంజీవరెడ్డి, శేఖర్‌గౌడ్

ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

కందుకూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు బొక్క సంజీవరెడ్డి, సొడపు శేఖర్‌గౌడ్ అన్నారు. కొత్తగూడలో మొదటి విడతో మంజూరైన తెల్లరేషన్ కార్డులను సోమవారం పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, బి.దేవేందర్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

రాహుల్, ప్రియాంకల అరెస్ట్ అప్రజాస్వామికం



మోదీ, అమిత్‌షాల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న నాయకులు

కడ్తాల్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలు, బిహార్‌లో ఓట్ల తొలగింపును నిరసిస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనను అడ్డుకొని ఏఐసీసీ నేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంకగాంధీ తదితర నాయకుల అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. కడ్తాలలో సోమవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై రాస్తారోకో చేశారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. బీజేపీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బ్లాక్ నర్సింహ, రాంచందర్, జహంగీర్ అలీ, శేఖర్‌గౌడ్, రామకృష్ణ, బాబ, తులసీరామ్, యాదయ్యగౌడ్, బాల్‌రాజ్, లక్ష్మయ్య, కిషన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




నాబార్డు జీఎం ముఖర్జీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న గంప వెంకటేశ్

నాబార్డు జీఎంను కలిసిన డీసీసీబీ డైరెక్టర్

ఆమనగల్లు, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ సోమవారం నాబార్డు జీఎం ముఖర్జీని మర్యాదపూర్వకంగా కలిశారు. డీసీసీబీ బ్యాంకు సందర్శనకు జిల్లా కేంద్రానికి వచ్చిన జీఎంను డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్యాక్స్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను జీఎంకు వివరించారు. ఆమనగల్లు డీసీసీబీ జిల్లాలోనే అత్యధికంగా రూ.25కోట్ల బంగారంపై రుణాలు ఇవ్వడంపై ఆయన అభినందించారు. డీసీసీబీని మరింత లాభాల బాటలోకి తీసుకెళ్లాలని జీఎం సూచించినట్లు వెంకటేశ్ పేర్కొన్నారు. డీసీసీబీ సీఈవో పురుషోత్తం, రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ భూపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి

కందుకూరు, ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ బీమా పాలసీ తీసుకునే సమయంలో ఖాతాదారులు సైబర్ నేరాలతో జాగ్రత్తంగా ఉండాలని కందుకూరు ఎస్‌బీఐ మేనేజర్ రవినాయక్ అన్నారు. సోమవారం సీఎఫ్ఎల్, ఎస్‌బీఐ ఆధ్వర్యంలో మండలంలోని బేగరికంచలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. బీమా తీసుకునే సమయంలో కొత్త వ్యక్తుల ప్రమేయం తీసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, సీఎస్‌పీ రజిత, సిబ్బంది పాల్గొన్నారు.



స్వేరోస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బాబునాయక్‌ను సన్మానిస్తున్న స్థానికులు

సమసమాజం కోసం స్వేరోస్ కృషి

పరిగి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): సమసమాజ స్థాపనకు స్వేరోస్ పని చేస్తుందని సంస్థ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బాబూనాయక్ అన్నారు. సోమవారం పరిగిలో స్వేరోస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సుశిక్షిత 'వారియర్ స్వేరో కోర్' సైనికులను తయారు చేస్తామని తెలిపారు. ఇందుకు అన్ని జిల్లాల్లో పర్యటిస్తామన్నారు. సమాజ శ్రేయస్సుకు స్వేరోస్ పనిచేస్తుందన్నారు. సమావేశంలో స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రాజేశ్, నాయకులు నరేందర్, రాజు, ముకుంద్, శ్రీనివాస్, కమిటీ సభ్యులు సుధాకర్, వెంకట్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సహకార సంఘం ఎన్నికల్లో ...

ధర్మారెడ్డి ప్యానెల్ ఘన విజయం



ఎన్నిక పత్రాలు చూపుతున్న ఉద్యోగ సహకార సంఘం ఎన్నికల విజేతలు

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ సహకార సంఘం ఎన్నికల్లో ధర్మారెడ్డి ప్యానెల్ ఘనవిజయం సాధించింది. హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల ఉద్యోగుల హౌసింగ్ కో-ఆపరేటివ్ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఎన్నో ఏళ్ల తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో మొత్తం 636 ఓటర్లకు 512మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ధర్మారెడ్డి ప్యానెల్‌లోని 9మందికి 8మంది విజయం సాధించారు. కాలనీ నూతన కమిటీ బాధ్యులుగా ధర్మారెడ్డి, కరుణాకర్, సత్యనారాయణరెడ్డి, రమేష్, పోద్దార్, గోపాల్, రామచంద్ర, ఎం.రమాదేవి, శాంత ఎన్నికయ్యారు. మూడేళ్లపాటు కొనసాగే ఈ కమిటీ ఎన్నికల నిర్వహణ అధికారిగా ఎండీ.యూసూఫ్ అలీ వ్యవహరించారు.

మహిళలను సంఘాల్లో చేర్పించాలి

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘంలో సభ్యులుగా లేని మహిళలను గుర్తించి వారిని సంఘాల్లో చేర్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శ్రీలత అన్నారు. సోమవారం మొయినాబాద్ మండలం చిలుకూరులోని టీటీడీసీలో డీపీఎంల, ఏపీఎంలు, సీసీలకు సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. 60ఏళ్లకుపై బడిన మహిళలను, దివ్యాంగులను వీడబ్ల్యుడీ సంఘాల్లో చేర్పించాలని సూచించారు. కిశోర బాలికల సంఘాల ఏర్పాటుకు గ్రామ స్థాయిలో వీవోఏలు, సీసీలు సర్వే చేసి వివరాలు సేకరించి, అర్హులను గుర్తించి సంఘాల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో భోజప్ప, డీపీఎంలు యాదయ్య, నర్సింహులు, జయశ్రీ, లీలాకుమారి, సెర్ప్ కార్యాలయ అధికారి స్వర్ణలత పాల్గొన్నారు.

రికార్డులు, కేసు ఫైళ్ల పరిశీలన

సర్కిల్ ఆఫీసును తనిఖీ చేసిన ఎస్పీ

పరిగి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్పీ నారాయణరెడ్డి సోమవారం పరిగి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించారు. ఎస్పీ వెంట పరిగి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు మోహన్‌కృష్ణ, భరత్‌కుమార్‌రెడ్డి, రమేశ్, వసంత్‌జాదవ్ తదితరులు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న నారాయణరెడ్డి

ప్రతీ ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

తెలంగాణ ఆర్యప్రతినిధి సభ ప్రధాన్ విఠల్‌రావు ఆర్య

చౌదరిగూడ, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి):సమాజంలో ప్రతీ ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్య ప్రతినిధి సభ ప్రధాన్ శ్రీవిఠల్‌రావు ఆర్య అన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ ఆర్య సమాజ్‌లో కొనసాగుతున్న 46వ శ్రావణమాస పూజల్లో భాగంగా సోమవారం రెండో రోజు యజుర్వేద యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. యజ్ఞం వల్ల కాలుష్య నివారణతో పాటు సకాలంలో వర్షాలు కురుస్తాయని అన్నారు. మనుషులు ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. కార్యక్రమంలో యజ్ఞబ్రహ్మలు అరవిందశాస్త్రి, వసుధశాస్త్రి, ఆర్య ప్రతినిధులు మచ్చ సుధాకర్ రావు, పుర్ర చిన్నయ్య, కోనేరు శ్రీనివాస్, నర్సింగ్‌రావు, గంగ బస్వరాజ్, మురళి, శివరాజ్, స్వామి, బుగ్గయ్య, యాదయ్య, వేణు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞంలో ఆర్య ప్రతినిధి సభ్యులు

ప్రజాభీష్టం మేరకు పథకాలు

ఆమనగల్లు, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ప్రజల అభీష్టానికి అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలుచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో సోమవారం ఎమ్మెల్యే పర్యటించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.3.3లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ, చెక్కులను అందజేశారు. ఇళ్లు, రేషన్‌కార్డులతో పేదల్లో సంతోషం నిండిందన్నారు. ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాడెమోని శ్రీశైలం, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, భట్టు కిషన్‌రెడ్డి, సూదిని కొండల్‌రెడ్డి, జగన్, బొజ్జ సాయిరెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, తాళ్ల రవీందర్, యాదయ్యగౌడ్, సురేందర్‌రెడ్డి, బాబ, విజయ్‌రాథోడ్ పాల్గొన్నారు.



చెక్కులందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పిల్లల ఆరోగ్యంపైనే దేశ భవిష్యత్తు

పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. నులిపురుగులను నివారించి రక్తహీనత నుంచి విద్యార్థులను కాపాడేందుకు ప్రభుత్వం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తోందన్నారు. ఆమనగల్లులోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో సోమవారం జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే, డాక్టర్లు మంజులాదేవి, షైమూన, శ్రీకాంత్, విజయ, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్‌లు విద్యార్థినులకు నులిపురుగు నివారణ మాత్రలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ గుర్రం కేశవులు, ఎస్‌వో పద్మజ్యోతి, ఎస్ఐ వెంకటేశ్, ఎంపీహెచ్‌ఈవో తిరుపతిరెడ్డి, నాయకులు వస్పుల జంగయ్య, అనితవిజయ్, జగన్, కె.శ్రీనివాస్‌రెడ్డి, మైసయ్య, ఖాదర్, ప్రసాద్, రాజశేఖర్, ఫరీద్, టీచర్లు, వైద్య, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు. ఎస్టీ హాస్టల్‌లో హెచ్‌డబ్ల్యూవో గోపాల్ విద్యార్థులకు నులిపురుగు మాత్రలు పంపిణీ చేశారు.

ప్రహరీ ఏర్పాటు చేయాలని వినతి

కస్తూర్బా పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డిని స్కూల్ ప్రత్యేకాధికారి పద్మజ్యోతి, టీచర్లు కోరారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు ధనలక్ష్మి సునీత, శోభ, యాదమ్మ, సుజాత, రూప, స్వప్న, రమ్య, రామేశ్వరి, సైద, భవానీ ఉన్నారు.

కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో...

కడ్తాల్/తలకొండపల్లి: కడ్తాల ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్‌లు విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, మార్కెట్ డైరెక్టర్ నరేశ్‌నాయక్, బాల్‌రాజ్, ఏటీడీవో వెంకటయ్య, హెచ్‌డబ్ల్యూవో రాములు తదితరులు ఉన్నారు. తలకొండపల్లి, మండలంలోని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, టీచర్లు, ఆశా కార్యకర్తలు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్యురాలు స్నేహ, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

షాద్‌నగర్ నియోజకవర్గంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

హాజీపల్లిలో పూజలు చేసి కొత్త బట్టలు పెట్టిన ఎమ్మెల్యే శంకర్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, మహిళలు

షాద్‌నగర్ రూరల్, ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. నియోజకవర్గంలో నిర్మాణం పూర్తిచేసుకున్న మొట్ట మొదటి ఇందిరమ్మ ఇల్లును ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లిలో సోమవారం ఆయన ప్రారంభించారు. సంప్రదాయబద్ధంగా గృహప్రవేశం చేయించి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు స్వరూపతో పాటు ఆమె ముగ్గురు కూతుళ్లు, అల్లుళ్లకు కొత్త బట్టలు పెట్టారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు వివరించారు. రానున్న మూడున్నరేళ్లలో 15 వేల ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, నాయకులు కృష్ణారెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, దర్శన్, ఎంపీడీవో బన్సీలాల్ పాల్గొన్నారు.

భూసమస్యలను వెంటనే పరిష్కారించాలి

కొందుర్గు : భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొందుర్గు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలంలో మొత్తం 274 దరఖాస్తులు రాగా, వాటిలో 242 అప్లికేషన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తహసీల్దార్ రమేష్‌కుమార్ వివరించారు. విరాసత్ కోసం 92 దరఖాస్తులకుగాను 74 ఆన్‌లైన్ చేసి 11 దరఖాస్తులను పరిష్కరించి ఒక దరఖాస్తును తిరస్కరించినట్లు ఆయన తెలిపారు. పీవోబీకి చెందిన 41 దరఖాస్తులు టెక్నికల్ ప్రాబ్లమ్‌తో ఆన్‌లైన్ చూపించడం లేదని వివరించారు. అలాగే కార్యాలయంలో సిబ్బంది కొరత ఉందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను ఈనెల 15లోపు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాల హద్దులను ఏర్పాటు చేయండి

కొందుర్గు మండల కేంద్రంలో నూతనంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిత ప్రదేశాన్ని స్థానిక అధికారులు, నాయకులతో పరిశీలించారు. కొందుర్గు పడమర శివారులోని 109లో విస్తీర్ణం 16.12 గుంటల భూమిని ప్రభుత్వ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఆర్డీవో ఎస్ఆర్ సరిత, అధికారులు ఇన్‌చార్జి ఎంపీడీవో గణపతి, ఇన్‌చార్జి ఎంఈవో గాయత్రీదేవి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఇబ్రహీం, జీబీ కృష్ణ, నరేందర్, పురుషోత్తంరెడ్డి, బ్యాటరి కృష్ణారెడ్డి, మల్లేష్‌గౌడ్, రాయికంటి రామస్వామి, కృష్ణయ్య, గోపాల్, జహంగీర్, శ్రీనివాస్‌రెడ్డి, సరేయర్ అంజనేయులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీ

షాద్‌నగర్ అర్బన్ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఫరూఖ్‌నగర్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా పిల్లల కడుపులో పరాన్న జీవులుగా ఉండి రక్తహీనతకు కలిగించే పురుగులు చనిపోయి ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. షాద్‌నగర్ జూనియర్ కళాశాల భవనాన్ని దాతల సహకారంతో నిర్మిస్తున్నామని గుర్తుచేశారు. ఫరూఖ్‌నగర్ ఉన్నత పాఠశాలను సైతం అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. షాద్‌నగర్ డివిజన్‌లోని జూనియర్ కళాశాలలు, 689 పాఠశాలల్లోని విద్యార్థులకు మాత్రలను అందజేస్తామని తెలిపారు. ఇందుకోసం 122 మంది వైద్య సిబ్బంది, 286 మంది ఆశాలు, 318 మంది అంగన్‌వాడీలు పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దండు శ్రీనివాస్, అగ్గనూరి బస్వం, కె. పురుషోత్తంరెడ్డి, ఎస్‌డి ఇబ్రహీం, కరుణాకర్, అశోక్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఆరోగ్యం సమానత్వానికి మూలస్తంభాలు

చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

సినీ నటి మంచులక్ష్మితో కలిసి విద్యార్థులకు ప్లేట్లు, బాలికలకు శానిటరీ న్యాప్కిన్ల అందజేత

డిజిటల్ క్లాస్‌రూం ఏర్పాటు చేస్తామన్న వేనిరావు ఫౌండేషన్ హామీ

శంకర్‌పల్లి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): విద్య, ఆరోగ్యం సమానత్వానికి మూలస్తంభాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. సినీనటి, సామాజిక సేవకురాలు మంచులక్ష్మి స్థాపించిన 'టీచ్ ఫర్ చేంజ్' సంస్థ, సేవాభావి రత్నారెడ్డి నేతృత్వంలోని వేనిరావు ఫౌండేషన్ సోమవారం శంకర్‌పల్లి మండలం జన్వాడ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ప్లేట్లు, హైస్కూల్ విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లను యాదయ్య, మంచు లక్ష్మి, రత్నారెడ్డిలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. మంచు లక్ష్మి టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ద్వారా బాలికల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు పాటుపడుతూ, ఆరోగ్య విషయాలపై సేవలందించడం అభినందనీయమన్నారు. వేనిరావు ఫౌండేషన్ సంస్థ జన్వాడ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ఏర్పాటుకు ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతోనే తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. బాలికలు భయం, బిడియం లేకుండా స్కూళ్లకు వెళ్లాలనేదే తమ సంస్థ ఉద్దేశ్యమని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో అక్బర్, హెచ్‌ఎం అష్రఫ్‌ఖాన్, టీచర్లు, నాయకుడు నర్సింహ పాల్గొన్నారు.



విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, సినీనటి మంచులక్ష్మి

వానొస్తే యాతనే..

పర్వత్‌పల్లి బీటీ రోడ్డుపై భారీ గుంతలు

రాకపోకలకు ప్రజల ఇబ్బందులు



పర్వత్‌పల్లి రోడ్డుపై నీటి మడుగు నుంచి వెళ్తున్న వాహనం

బషీరాబాద్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్వత్‌పల్లి గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. కిలోమీటరు పొడవు రోడ్డు అడుగడుగునా గుంతలమయం కావడంతో గ్రామస్థులు పాట్లుపడుతున్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్డుపై గుంతల్లో నీరు నిలుస్తూ రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. రోజుల తరబడి నీరు నిలుస్తోంది. రాత్రుళ్లు ద్విచక్ర వాహనదారులు పడిపోయి గాయపడిన సంఘటనలెన్నో ఉన్నాయి. రోడ్డు అధ్వానంగా మారడంతో ఆర్టీసీ బస్సు రోజూ రావడంలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ రోడ్డుకు నిధులు మంజూరైనట్లు చెబుతున్నా పనులు ప్రారంభించలేదు. అధికారులు ఈ రోడ్డును బాగుచేయాలని కోరుతున్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

కడ్తాల్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి):సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేదాక పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు అన్నారు. కడ్తాల, ఎక్వాయిపల్లి, రావిచెడ్ పాఠశాలల్లో సోమవారం సభ్యత్వ నమోదు చేపట్టారు. ముఖ్య అతిథి కాశీరావు సభ్యత్వ నమోదును ప్రారంభించారు. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డీఏలు ఇవ్వాలని కాశీరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ, ఎస్ఎస్ఏల టీచర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. 2008 డీఎస్సీ వారికి సత్వరమే జీతాలు చెల్లించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ మండలాధ్యక్షుడు సంతోష్‌కుమార్, గౌరవాధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, నాయకులు యుగంధర్, మాధవి, గౌరి, శ్రీకాంత్, రాకేశ్ పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దుద్యాల, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలెపల్లి మొదటి వార్డులో భగీరథ పైపులైన్ పగిలి తాగునీరు వృథాగా వెళ్తోంది. నీటివృథాపై ఆంధ్రజ్యోతిలో సోమవారం కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి రాధిక సిబ్బందితో పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.



మరమ్మతులు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

సకాలంలో పన్నులు చెల్లించాలి

శామీర్‌పేట, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ప్రజలు సకాలంలో పన్నులను చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ జ్యోతి అన్నారు. సోమవారం తూంకుంట మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు ప్రతీ వార్డులో పర్యవేక్షిస్తూ ఇంటి పన్నులను, వాణిజ్య పన్నులను వసూలు చేయాలన్నారు. పన్ను వసూళ్లతోనే అభివృద్ధి పనులకు వీలుంటుందని కమిషనర్ వివరించారు.

బీసీ రిజర్వేషన్లకు పార్లమెంట్ చట్టం చేయాలి

యాలాల, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య సోమవారం పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించి కేంద్ర ఆమోదానికి పంపిందని తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల చట్టం చేయకుండా రాజకీయం చేస్తోందని విమర్శించారు.

అలైన్‌మెంట్ మార్చాలని రైతుల ధర్నా

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): కడ్తాల సమీపం మీదుగా వెళ్తున్న హైటెన్షన్ లైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ రైతులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. కడ్తాల్‌లోని సర్వే నంబర్లు 790/24 నుంచి 126సర్వే నంబర్ల భూముల్లో 765కేవీ ట్రాన్స్‌మిషన్‌లైన్ పోల్లకు సర్వే మార్కింగ్ చేశారన్నారు. అధికారులు సేకరించిన భూముల్లో ఎక్కువ మంది సన్న, చిన్నకారు రైతులే ఉన్నారని తెలిపారు. తమ భూముల్లో, పోల్స్ పాతొద్దని రైతులు కోరారు.

జెండా దిమ్మెను కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

మంచాల, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి):బండ లేమూర్‌లో జెండాదిమ్మెను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు జి.లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. బండలేమూర్‌లో బీజేపీ జెండా దిమ్మెను కూల్చిన ప్రదేశాన్ని సోమవారం పరిశీలించి ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ బాషయ్య, రాజు, జంగయ్య, శ్రీశైలం, జనార్ధన్‌రెడ్డి, కె.వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, జి.నర్సిరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మహేందర్, రాజు, పి.యాదగిరిరెడ్డి, రవీందర్‌రెడ్డి, వినోద్, హన్మంతు పాల్గొన్నారు.



జైపాల్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నాయకులు

బోనాలు తెలంగాణ

సంస్కృతికి ప్రతీక

కడ్తాల్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కడ్తాల మండలంలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ నెల 16 నుంచి 19 వరకు జరిగే కాటమయ్య, పెద్దమ్మ, బీరప్ప, ఈదమ్మ, మడేలుస్వామి, మైసమ్మ, పోచమ్మ, రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకల ఆహ్వాన పత్రికను పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యం, స్థానిక నాయకులతో కలిసి జైపాల్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, ఆలయ కమిటీ సభ్యులు రాములు, మల్లేశ్‌గౌడ్, కార్తీక్, పాండునాయక్, హర్యానాయక్, శ్రీను, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

చేవెళ్ల/కందుకూరు /కొత్తూర్/షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 11 (ఆంధ్ర జ్యోతి): రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఏఈవో బలకోటేశ్వర్, కందుకూరు, కొత్తూరు, ఫరూక్‌నగర్ వ్యవసాయాధికారులు లావణ్య, గోపాల్, నిశాంత్‌కుమార్ కోరారు. సోమవారం ఆయా గ్రామాల్లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జూన్ 5వ తేదీ వరకు పట్టాదారు పాసుబుక్ వచ్చిన రైతులతో పాటు నేటి వరకు రైతు బీమాలో పేరు నమోదు చేసుకోని రైతులు ఈనెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తప్పుల సవరణకు నేటితో ఆఖరు అని తెలిపారు.

యేటా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): తన తల్లి వంకాయల తిరుమలమ్మ జ్ఞాపకార్థం యేటా పదో తరగతిలో ప్రతిభ కనపరిచే ఇద్దరు విద్యార్థులకు రూ.5 వేలు నగదు బహుమతి ఇస్తానని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. తన తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం నియోజకవర్గంలోని 38 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థుల కోసం లక్షా 95 వేలు పంపిణీ చేశారు.

తేలనున్న హద్దులు.. తీరనున్న చిక్కులు!

(ఐదో పేజీ తరువాయి)

పనిచేస్తున్నారు. మండల వ్యవస్థ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు కొత్తగా సర్వేయర్లను నియామకం చేపట్టక పోవడంతో సర్వే సమస్య తలెత్తుతోంది. చైన్‌మెన్లు, సర్వేయర్లు, సీనియర్ సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు, ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. గతంలో ప్రభుత్వ భూములు కొలిచేందుకు ప్రత్యేక సర్వేయర్లు ఉండేవారు. కాలక్రమేణా వారు రిటైర్డ్ కావడంతో కొత్తవారిని తీసుకోలేదు. భూముల కొలతల్లో తేడాలను గుర్తించి సరిచేయాలని అనేకమంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. సర్వేయర్లు ఎప్పుడు వస్తారో తెలియక నెలల తరబడి వారి కోసం నిరీక్షిస్తున్నారు. దశాబ్దకాలంగా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భూక్రయ, విక్రయాలు పెరిగిపోయాయి. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత దస్త్రాలు, భూకొలతల్లో చాలా వ్యత్యాసాలు వస్తున్నాయి. కొందరికి రికార్డుల్లో భూమి ఎక్కువ ఉంటే.. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే భూ విస్తీర్ణం తక్కువగా ఉంటోంది. మరికొందరికీ భూమి తక్కువగా ఉంటే రికార్డుల్లో ఎక్కువ చూపిస్తోంది. ఫలితంగా కమతాల హద్దుల పక్కనే ఉన్న రైతుల మధ్య వివాదాలు ప్రారంభమై ఘర్షణలకు దారి తీస్తుంది. భూముల కొనుగోలు సమయంలో ఈ తేడాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో కొనుగోలు చేసిన వారు తాము ఖరీదు చేసిన దానికంటే కమతం తక్కువగా ఉందంటూ అధికారికంగా సర్వే చేయాలంటూ రెవెన్యూ, భూ కొలతల శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రుసుం చెల్లించి మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు. జిల్లాలో అవసరాల మేర భూమి కొలతల అధికారులు, ఇతర సిబ్బంది లేకపోవడంతో కొలతల కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. సిబ్బంది అందుబాటులో లేరనే కారణంతో సర్వేను వాయిదా వేస్తున్నారు. ఇక

జిల్లా సర్వే కార్యాలయంలో..

ఉద్యోగ సిబ్బంది	30
ప్రస్తుతం ఉన్నవారు	18
ఖాళీలు	12

నుంచి ఈ బాధ తప్పనుంది. భూ భారతి చట్టం ద్వారా భూ వివాదాలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తుంది. భూ సమస్యల పరిష్కారానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం చేపట్టింది. వారందరికీ మే 26 నుంచి 50 రోజుల పాటు మూడు విడతల్లో వారికి శిక్షణ అందించారు. థియరీ, టిప్పన్ ప్లాటింగ్, ఫీల్డ్ లెవల్‌లో శిక్షణ పూర్తి చేశారు. మండల సర్వేయర్ కింద ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ద్వారా లైసెన్సులు జారీ చేశారు. జిల్లాకు 330మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు వస్తున్నారు. ఇందులో మహిళా సర్వేయర్లు కూడా ఉన్నారు.

సర్వే మ్యాప్ ఉంటేనే రిజిస్ట్రేషన్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఎటువంటి మ్యాన్యువల్ రికార్డులు లేకుండా స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత మండల రెవెన్యూ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేశారు. ధరణిలో చోటు చేసుకున్న పొరపాట్ల సవరణ కోసం బాధిత రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే భూ రికార్డులకు భద్రత లేకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దు చేసి భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చింది. దీని ద్వారా ఆన్‌లైన్‌లో భూముల రిజిస్ట్రేషన్లు చేయడంతో పాటు మ్యాన్యువల్ రికార్డులను భద్రపర్చడం, సాదాబైనామాల ద్వారా భూముల క్రమబద్ధీకరణ, తదితర అంశాల్లో అనేక మార్పులు తీసుక వచ్చారు. భూముల రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడు తప్పనిసరిగా ఆ భూమిని సర్వే చేయించి అధీకృత మ్యాప్‌ను జత చేయాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే లైసెన్స్‌డ్స్ సర్వేయర్ ద్వారా సర్వే చేయిస్తారు. దానిని రెగ్యులర్ సర్వేయర్ ధ్రువీకరించిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. సర్వేయర్ల నియామకాలతో భూముల సర్వేకు ఇక నుంచి భూ పట్టాదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన కష్టాలు తప్పనున్నాయి.

ఖాళీగా డిప్యూటీ సర్వేయర్ పోస్టులు

రంగారెడ్డి జిల్లా సర్వే కార్యాలయంలో ఉద్యోగ సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు తప్పటం లేదు. 30 మంది ఉద్యోగ సిబ్బంది మంజూరు ఉండగా ప్రస్తుతం 18 మంది విధులు నిర్వహిస్తున్నారు. 12 డిప్యూటీ సర్వేయర్ల పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలోని అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ) కార్యాలయంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. వీరు పూర్తిగా మండల సర్వేయర్లపైనే ఆధారపడుతున్నారు. ఏడీ పరిధిలో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు ఉండాలి. మండల స్థాయిలో పరిష్కారం కాని వివాదాస్పద భూముల సర్వే కోసం అధికంగా ఫిర్యాదులు ఏడీ వద్దకు వస్తున్నాయి. ఇన్‌స్పెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో ఇన్‌స్పెక్టర్లు లేకపోవడంతో ఆయా పనులు సైతం ఏడీ చేయాల్సి వస్తుంది. ఫలితంగా రైతుల సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు. భూ సర్వే కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, రిపోర్టుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సరిహద్దులు నిర్ణయించడంలో జాప్యం చోటు చేసుకుంటుంది. దీంతో విలువైన భూములు కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకుంటున్నాయి.

మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

కడ్తాల్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): కడ్తాల మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ ప్రత్యేక అధికారి జీనత్వర్ అజ్మినయ్యద్‌కు హైదరాబాద్ విద్యా కమిషన్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కడ్తాల పరిధిలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ప్రాథమికోన్నత పాఠశాల, బాలికల ప్రాథమిక పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఆయా పాఠశాలల్లో 45 మంది ఉపాధ్యాయులున్నారని, అన్ని పాఠశాలలను ఆదర్శ పాఠశాలలో చేర్చి ఏకీకృతం చేయాలని కోరారు.


వినతిపత్రం ఇస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

రహదారిని బాగు చేయండి

యాచారం, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి నుంచి తక్కళ్లపల్లి పాఠశాలకు వెళ్లే రోడ్డును బాగు చేయాలని సోమవారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గుంతలమయమైన రోడ్డుతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పది రోజుల్లో సమస్య తీర్చకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రహదారి నుంచి గ్రామం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అనుచరులు పగడాల శ్రీశైలం, అంజయ్య, బాబురావు, ప్రియంక తదితరులున్నారు.

విద్యుత్ శాఖ ఉద్యోగులకు రూ.కోటి బీమా

(ఐదో పేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2047 సంవత్సరం వరకు పెరిగే డిమాండ్‌తో పాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా థర్మల్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తే కాలుష్యపరమైన సమస్యలు వస్తాయని గుర్తించి గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఏర్పాటు చేసే పరిశ్రమలకు గ్రీన్‌ఎనర్జీ అనేక స్కీం ద్వారా గ్రీన్‌పవర్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు భట్టి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేవిధంగా కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఆ భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకుగాను వివరాలు సేకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. అవసరాల మేరకు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు పెంచుతున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో పరిశ్రమలు అవసరాలకు అనుగుణంగానే విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఏడాది కాలంగా ప్రజలకు, పరిశ్రమలకు, రైతులకు కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గృహాలకు ప్రతీనెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలో ఉన్న 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. మొయినాబాద్ ప్రాంతంలో పట్టణీకరణ పెరుగుతున్న తరుణంలో ఈ ప్రాంతంలో కొత్తగా 132 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు.

132 కేవీ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయండి : ఎమ్మెల్యే యాదయ్య

మొయినాబాద్ మున్సిపాలిటీగా మారిందని, ప్రజల అవసరాల మేరకు ఇక్కడ 132 కేవీ సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను కోరారు. ఈ కేంద్రానికి మున్సిపల్ పరిధిలోని అజీజ్‌నగర్ రెవెన్యూలోని 5 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులో ఉందని చెప్పారు. ఇందుకు స్పందించిన భట్టివిక్రమార్క కచ్చితంగా అజీజ్‌నగర్‌లో 132 కేవీ ఉపకేంద్రం ఏర్పాటు చేయిస్తానని, ప్రణాళిక రూపొందించి అందించాలని అక్కడే సీఎండీ ముషరఫ్‌ను ఆదేశించారు. మళ్లీ ఈ ఉపకేంద్రం ఏర్పాటు ప్రారంభోత్సవానికి వస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డైరెక్టర్లు చక్రపాణి, వేణుగోపాల్, శివాజీ, డీఈ రమేష్ చంద్ర, ఏడీఈ రమేష్, జీఎం అంజయ్య, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ఆర్డీవో చంద్రకళ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదనరెడ్డి, తహసీల్దార్ గౌతమ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ మొయిజుద్దీన్, మండల విద్యుత్ అధికారి హుమయ్, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్, పార్టీ మండల అధ్యక్షుడు తమ్మలి మాణయ్య, వీరేందర్‌రెడ్డి, నాయకులు తలారం మాణిక్యం, గోపాల్‌రెడ్డి, కొమ్మిడి వెంకట్‌రెడ్డి, హన్మంత్ యాదవ్, అధికారులు, నాయకులు, రైతులు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

చేవెళ్ల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా హరీశ్‌రావును కలిశారు. హరీశ్‌రావును కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మల్కాపూర్ మాజీ సర్పంచ్ సైయ్యద్ జాఫర్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘనీ, గ్రామ అధ్యక్షుడు మజర్, నాయకులు పురుషోత్తం, ఇక్రం, ఇమ్రాన్, అస్లాం, రవికుమార్ ఉన్నారు.

పంద్రాగస్టుకు ఏర్పాట్లు చేయాలి

(ఐదో పేజీ తరువాయి)

నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 61 ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ శాఖకు చెందినవి 32, ఇతర శాఖలకు చెందినవి 29 ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టర్‌తో కలిసి అదనపు కలెక్టర్‌లు చంద్రారెడ్డి, కె.శ్రీనివాస్, డీఆర్వో వినతులను స్వీకరించారు.

మెనూలో మార్పులు చేయాలని వినతి

2025-26 విద్యా సంవత్సరానికి కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, చికెన్, మటన్, ప్రొవిజన్స్ క్యాటరింగ్ సరఫరా విధానంలో మార్పులు చేర్పులు చేయాలని కోరుతూ తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెండర్ దారులు సోమవారం కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కొత్త టెండర్ విధానం కారణంగా ఇబ్బందులు నెలకొంటున్నాయని, మెను ప్రకారం కావాలంటే మార్కెట్ ధర చెల్లించాలని కోరారు. కలెక్టర్‌కు వినతి చేసిన వారిలలో లక్ష్మయ్య, రవి, రాములు, మంగమ్మ తదితరులున్నారు.

చేనేత రుణ మాఫీతో అభివృద్ధి

చేనేత రుణమాఫీ పథకం ద్వారా చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు దోహదపడుతుందని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో పథకం అమలుపై సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 161 మంది చేనేత కార్మికులు రుణ మాఫీ చేసేందుకు తీర్మానించారు. జిల్లా చేనేత, కార్మికులకు రుణమాఫీ పథకంలో అవుట్ స్టాండింగ్ రుణం కింద 117 మందికి రూ.68.47 లక్షలు, అలాగే క్లోస్ రుణం కింద 44 మందికి 24.72 లక్షలు ఇచ్చేందుకు జిల్లా కమిటీ ఒప్పుకుని తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేనేత, జౌళిశాఖ అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

హైటెన్షన్ అలైన్‌మెంట్‌ను రద్దు చేయాలి

కడ్తాల్: కడ్తాల సమీపంలో చేపడుతున్న 765కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌ను రద్దు చేయాలని గ్రామ నాయకులు, రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్, కందుకూరు ఆర్డీవో కార్యాలయాల ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. క్రాంతి దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకుడు పృథ్వీరాజ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్ ఉన్నారు.

నేర పరిశోధనలో సీసీ కెమెరాలు దోహదం

తలకొండపల్లి: నేర పరిశోధనకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని ఎస్ఐ శేఖర్ అన్నారు. మండలంలోని చుక్కాపూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏమిరెడ్డి పాండురంగారెడ్డి రూ. 1,30,000 సమకూర్చారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎస్ఐ శేఖర్‌కు అందజేశారు.

మార్కెట్ అవకాశాలు తెలుసుకోవాలి

చేవెళ్ల: రైతులు విత్తనం నాటే ముందే మార్కెటింగ్ అవకాశాలను తెలుసుకోవాలని భారతీయ కిసాన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గజేంద్ర గౌడ్ అన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి బీకేఎస్ సమావేశానికి హాజరై మాట్లాడారు. రైతు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, పెంటారెడ్డి, వీరేషం, కృష్ణారెడ్డి, విశ్వనాథం ఉన్నారు.

నవ రాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కడ్తాల్: వినాయక నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మైసిగండి ముత్యాలమ్మ ఆలయం వద్ద వినాయక నవరాత్రోత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న జటావత్ జగన్ రూ.1.21 లక్షలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.

కందవాడలో వైకుంఠరథం ప్రారంభం

చేవెళ్ల: ప్రజల అవసరార్థం దాతలు వైకుంఠరథం మున్సిపాలిటీకి అందించడం అభినందనీయమని చేవెళ్ల మున్సిపాల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాల్ పరిధిలోని కందవాడ వార్డుకు చెందిన దాత కీర్తిశేషులు శేరి గోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు దశరథ్‌రెడ్డి, బాల్‌రెడ్డి అందజేసిన వైకుంఠరథాన్ని సీఐ భూపాల్‌శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు.

క్రైం కార్నర్

పంచాయతీ ట్రాక్టర్ ఢీకొని చిన్నారి మృతి


అవంతిక (ఫైల్)

యాచారం, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఢీకొని మూడేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన సోమవారం హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడిపల్లిలో పంచాయతీ ట్రాక్టర్ చెత్తను గ్రామానికి దూరంగా ఉన్న గోతిలో పడేసి వస్తుంది. కాగా, గ్రామానికి చెందిన వన్నాడపు బీరప్ప, మానస దంపతుల రెండో కుమార్తె అవంతిక(3) ఇంటి ముందు ఆడుకుంటోంది. ఈ క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ జంగయ్య నిర్లక్షంగా వేగంగా నడుపుతూ బాలికను ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన బాలికను తల్లిదండ్రులు మాల్‌లోని పీపుల్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించింది. పాప మరణంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా రోదించారు. ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

ఆర్టీసీ బస్సులో నుంచి డీజిల్ చోరీ

కేశంపేట, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ఫలక్‌నామ డిపోనకు చెందిన బస్సులో నుంచి డీజిల్ చోరీ జరిగిన ఘటన మండలంలోని కొండారెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. ఫలక్‌నామ డిపోనకు చెందిన బస్సుకు కొండారెడ్డిపల్లి గ్రామంలో నైట్ హాల్ట్ ఉంటుంది. తిరిగి ఉదయం 4 గంటలకు వెళ్తుంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి కొండారెడ్డిపల్లికి చేరుకున్న బస్సును డ్రైవర్ రోజు ఆపే స్థలంలో నిలిపాడు. డ్రైవర్, కండాక్టర్ అక్కడే నిద్రకు ఉపక్రమించారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు బస్సును తీసుకుని హైదరాబాద్ చేరుకునే సరికి బస్సులో డీజిల్ అయిపోయింది. ట్యాంకు ఫుల్ చేస్తే మూడు ట్రిప్పులు తిరగాల్సిన బస్సు రెండు ట్రిప్పులకే ఆగిపోవడంతో డీజిల్ చోరీకి గురైందని గుర్తించారు. స్థానిక పల్లె బాలీశ్వర్ రూ.5వేలు, ప్రేమ్‌కుమార్ గౌడ్ రూ.3 వేలు డీజిల్ నిమిత్తం ఆర్థికసాయం చేశారు. బస్సులో డీజిల్ చోరీ చేసిన దొంగలను గుర్తించాలని గ్రామస్తులు కోరారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

కొందుర్గు, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన ఘటన కొందుర్గు మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. మండలానికి చందిన రాయికంటి రాంబాబు పశువులను తన వ్యవసాయ పొలంలో మేపుతున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభం వద్ద గేదె మేస్తుండగా స్తంభానికి కట్టి ఉన్న వైరు తగిలి షాక్ గురై మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

వ్యక్తి అదృశ్యం


లక్ష్మయ్య(ఫైల్)

శంషాబాద్ రూరల్, ఆగస్టు 11 (ఆంధ్ర జ్యోతి): వ్యక్తి అదృశ్యమైన ఘటన శంషాబాద్ మండలంలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చౌదర్‌గూడ గ్రామానికి చెందిన గనేమోని లక్ష్మయ్య(70)కు నలుగురు కుమార్తెలు. కుమారులు లేకపోవడంతో లక్ష్మయ్య తన కూతుర్ల వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో లక్ష్మయ్య ఈ నెల 7న రాత్రి భోజనం చేసి పడుకున్నాడు. అర్ధరాత్రి కూతురు కైకాల పద్మ చూడగా తండ్రి లక్ష్మయ్య కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల వద్ద ఎంత వెతికినా ఆచూకి లభించకపోవడంతో సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లల్లో నులిపురుగుల నివారణే లక్ష్యం


చేవెళ్ల: విద్యార్థినికి ఆల్బెండజోల్‌మాత్ర వేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల/కొత్తూరు/ యాచారం/షాబాద్/కేశంపేట, ఆగస్టు 11 (ఆంధ్ర జ్యోతి): పిల్లల్లో నులిపురుగల నివారణే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఆలూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఎంఈవో పురందాస్, మార్కెట్ చైర్మన్ పెంటయ్యగౌడ్, డైరెక్టర్లు పాండుయాదవ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, జనార్దన్, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి ఉన్నారు. అలాగే కొత్తూర్, యాచారం, షాబాద్, కేశంపేట మండలాల్లో అధికారులు, నాయకులు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

మాడ్గుల, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ పాఠశాల ఏర్పాటు చేసేందుకు మాడ్గుల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలో అన్ని అవకాశాలున్నాయని విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేశ్ అన్నారు. మాడ్గుల ఉన్నత పాఠశాల, కళాశాలను, కేజీబీవీని సోమవారం తనిఖీ చేశారు. కేజీబీవీలో విద్యార్థినులు, ఎంఈవో సర్దార్ నాయక్‌తో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుదర్శన్, కాలేజీ ప్రిన్సిపాల్ సాబేరా ఖాతూన్, ఉపాధ్యాయులు దేవయ్య, జానకీరాం, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రేఖ ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

కడ్తాల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆమనగల్లు గ్రీన్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.40 వేల విలువైన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. సోమవారం పాఠశాలలో ఎంఈవో సత్యనారాయణతో కలిసి వాటిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో జీఎంఏ అధ్యక్షుడు సతీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నరసింహ, కోశాధికారి చంద్రశేఖర్ తదితరులున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కడ్తాల్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కడ్తాల గిరిజన బాలుర వసతి గృహం, ఆశ్రమ పాఠశాలలో సోమవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏటీడీవో వెంకటయ్య, హెచ్‌డబ్ల్యూవో రాములు, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, విద్యార్థులతో కలిసి హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ నరేశ్‌నాయక్, నాయకులు రాజేశ్, రాంచందర్ నాయక్, మల్లేశ్ గౌడ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడాలి

శంషాబాద్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎం) జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్‌రాములు అన్నారు. శంషాబాద్‌లో సోమవారం నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెట్టారన్నారు. బీకేఎం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య, నాయకులు మోతెలింగారెడ్డి, తాటి వేంకటేశ్వర్లు, వెంకటయ్య, సృజన్‌కుమార్, నర్సింహ, పాండు లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

మంచాల, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల శ్రీధర్(57) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. కాంగ్రెస్ రాష్ట్ర నేతలు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, ఈసీ శేఖర్‌గౌడ్, లక్ష్మీపతిగౌడ్, రిటైర్డ్ అడిషనల్ డీసీపీ సంజీవరావు, సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, జంగయ్యయాదవ్, వెంకటేష్‌యాదవ్, రమాకాంత్‌రెడ్డి, సురేష్, కరుణాకర్‌రెడ్డి కోట్ల శ్రీధర్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.